# భారత రాజ్యాంగ లౌకిక సామ్యావాదం పదాలు తొలగించరాదు

**అక్టోబర్ 9వతేదిన చలో విజయవాడ చౌక్‌వద్ద నిరసన ధర్నా జయప్రదం చేయండి : ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ క్రైస్తవ ఐక్య కమిటి : మాలమహానాడు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల**



**ఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగంలో లౌకిక తత్వం - సామ్యవాదం తొలగించాలని ఆర్ఎస్ఎస్, బిజెపి, మతతత్వ పార్టీలు ఉద్భృతం చేశాయని ఆ రెండు పదాలు సనాతన ధర్మంలో పూర్తి విరుద్దంగా ఉన్నందున రాజ్యాంగం నుంచి తొలగించాలని బహిరంగంగా ప్రకటించాయని మాలమహానాడు రాష్ట్ర నాయకులు సాంబశివుడు, మల్లె ఏలిషా, శీలం శేషు, జిల్లా అధ్యక్షులు మురహరి మల్లయ్య, పాములపాడు అబ్రహాం, ప్రముఖ సీనియర్ న్యాయవాది ప్రాతకోట బాస్కర్, డివిజన్ నాయకులు సగినెల రవికుమార్, చంద్ర, కిస్టఫర్, రాఘవేంద్ర, సిపిఐ ప్రతాప్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు భారత రాజ్యాంగ లౌకిక సామ్యావాదం పదాలు తొలగించరాదని వాల్‌పోస్టర్‌ను ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ క్రైస్తవ ఐక్య కమిటిల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ముందుగా దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ స్పూర్తిగా అనుగుణంగా ఉన్నందునా రాజ్యాంగంలో ఆ రెండు పదాలను తొలగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన్నప్పటికి ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలు కుటికల ప్రయత్నాలు చేస్తున్న విషయాని తీవ్రంగా ఖండించారు. లౌకిక తత్వం - సామ్యావాదం అనేవి భారత రాజ్యాంగ మౌళిక స్వాబావం యెక్క అంతర్బాగాలను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని అన్నారు. బారతీయులలో మత సంబందంమైన వివక్ష ఉండదని తమకు ఇష్టమైన మతాని పాటించి ప్రచారం చేసుకునే హాక్కు భారత దేశ ప్రజలందరికి ఉందని వివరించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ పార్టీలు ప్రభుత్వ పరిపాలనలో రాజ్యాంగ స్పూర్తికి విరుద్దంగా ముస్లిం, క్రైస్తవ, మైనార్టీలకు వ్యతిరేకంగా అనేక చట్టాలను ఆ రెండు పార్టీలు తీసుకవచ్చాయని అన్నారు. క్రైస్తవ ముస్లిం హాక్కులను అనిచి వేస్తూ మత ఘర్షణ సృష్టించి మెజార్టీ హిందువులను నిలబెట్టుకోవడం సరైంది కాదన్నారు. రాజ్యాంగంలో ఆ రెండు పదాలు తొలగించాలనే ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రల ప్రయత్నాలకు వ్యతిరకంగా రాజ్యాంగ పరిరక్షణ కొరకు ఈనెల 9వతేదిన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద చేపట్టే నిరసనను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోబిలాషులు వేలాదిగా తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఫిలువు నిచ్చారు. మాలమహనాడు నాయకులు, సిపిఐ నాయకులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు లబ్ధి...

**- ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి - టీడీపీ యువ నాయకులు కాకర్ల శాంతికుమార్**



**దేవనకొండ, అక్టోబరు04, ప్రభాతవార్త;** ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరిందని, ఆటో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ యువ నాయకులు కాకర్ల శాంతికుమార్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన దేవనకొండలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి ఆదేశాల మేరకు దేవనకొండలోని టీడీపీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవా పథకం ద్వారా ఆటో, ట్యాక్సీ, మాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేయనుండడం ఎంతో ప్రశంసనీయమన్నారు. సూపర్ సిక్స్ పథకంలో లేకపోయినా, ఉచిత బస్సు పథకం కారణంగా జీవనోపాధి తగ్గిన డ్రైవర్లకు చేయూతనివ్వడం సీఎం చంద్రబాబునాయుడు మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లు రూ.436 కోట్లు మేర లబ్ధి పొందనున్నారన్నారు. అందులో భాగంగా దేవనకొండ మండలానికి 145 మంది డ్రైవర్లకు కూడా లబ్ధి చేకూరిందన్నారు. టీడీపీ నాయకులు వెల్డింగ్ దస్తగిరి, బి.ఆర్.రంగస్వామి, కోడుమూరు శీను, అచ్చుగట్ల చందు, సంపత్, జి.మాదన్న, వెంకటేష్, మల్లికార్జున, కాటికి నాగరాజు, జనసేన నాయకులు చంటి బాబు, గోవిందు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి-ఎమ్మార్పీఎస్



**వెల్దుర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాయకంటి గిడ్డయ్య కోరారు.ఈ సందర్భంగా శనివారం గిడ్డయ్య మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేటలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం హేయమైన చర్య అన్నారు.ఆ దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సంఘటన వెనుక ఉన్న కుట్రదారులెవరైనా సరే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.కాలిన అంబేద్కర్ విగ్రహం స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయాలన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని నాయకంటి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**మహానంది, అక్టోబర్ 4, ప్రభాతవార్తః** ఆటోడ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కెసికెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. శనివారం గాజులపల్లె సచివాలయం వద్ద ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆర్టీసి ఉచిత బస్సుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటోడ్రైవర్లను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈపథకం చేపట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, సర్పంచ్ చంటి, టిడిపి నాయకులు గోపవరం సొసైటి చైర్మన్, గంగవరపు ఉమామహేశ్వర్‌రెడ్డి, శశికళారెడ్డి, రవిస్వామి, నరాల చంద్రమౌళిశ్వర్‌రెడ్డి, సర ్పంచ్ అస్లాం బాష, పాశం శ్రీనివాసులు, రాముడు, జనార్ధన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్‌విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితులను అరెస్టుచేయాలి

**- మాలమహానాడురాష్ట్ర ఉపాధ్యక్షులు కేడం సుబ్బరాయుడు**



**బనగానపల్లె, అక్టోబర్ 4, ప్రభాతవార్తః** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి నిప్పుపెట్టి అవమానపరిచిన వారిని వెంటనే అరెస్టుచేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బనగానపల్లె తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెద్దకుప్పమండలం దేవళం పేటగ్రామంలో రాజ్యంగ నిరా ్మత డా.బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి దుండగులు నిప్పుపెట్టారని రాజ్యాంగనిర్మాతకు జరిగిన అవమానమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈదుర్ఘటనపై స్పందించి నిందితులను అరెస్టుచేసి శిక్షనపడేలా అదేశాలు ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్‌విగ్రహాల మీద దాడులు చేయరాదని ఇతరాత్ర సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలు మరలా పునరావృతమైతే దళితుల సత్తా ఏమిటో చూపిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి పసుపల బాలమద్దయ్య, కొలిగుగుండ్ల మాలమహానాడు అధ్యక్షులు కంబయ్య, జిల్లా అధ్యక్షులు చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన, స్కావెంజర్‌లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




**ఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన, స్కావెంజర్స్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం దగ్గర ధర్నా చేసి అధికారికి వినతి పత్రం అందజేడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన, స్కావెంజర్ లపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని మంచి లక్ష్యాలతో ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత కార్మికులకు కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సిఐటియు నాయకులు ఇస్మాయిల్, సురే ంద్ర, మధ్యాహ్నబోజన, స్కావెంజర్ కార్మికులు ప్రభావతి, బేగం, షంషాద్‌బి, మేరమ్మ, శారదమ్మ, మల్లమ్మ, మరియమ్మ, రత్నమ్మ, నాగమ్మబాయి పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం



**వెల్దుర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సిడిపిఓ లూక్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం చేశారు. సూపర్‌వైజర్ పద్మావతి హాజరై ఈ కార్యక్రమం వివరించారు. పురవీధుల్లో అంగన్‌వాడీ వర్కర్లు, చిన్నారులు, తల్లులతో కలిసి ర్యాలీ చేశారు.ప్లాస్టిక్ లేని ప్రపంచం కోసం కృషి చేస్తాము అనే సందేశంతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ వర్కర్లు ఈదమ్మ, హెల్పర్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బైర్లూటి రేంజ్‌లో కొనసాగుతున్న వన్యప్రానుల వారోత్సవాలు



**ఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ఈనెల 2వతేది నుంచి 8వతేది వరకు అటవీశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వన్యప్రానుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని వెంకటాపురం ఉన్నత పాఠశాలలో ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావో, బైర్లూటి రేంజర్ కృష్ణ ప్రసాద్‌ల ఆదేశాలతో విద్యార్థులకు పర్యావరణం, పెద్దపులి, అడవి సంపద, సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ప్రశ్నకు ప్రశ్నా సమాదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైర్లూటి డిప్యూటి రేంజర్ సత్యనారాయణ మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు అటవీశాఖ హాక్కుల చట్టాలపై అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని అన్నారు. వన్యప్రానులకు ఎలాంటి హానీ తలెత్తకుండా భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. ఆత్మకూరు వన్యప్రాని వారోత్సవాల సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాని అన్ని రేంజ్‌లలో పెద్దఎత్తున్న నిర్వహిస్తున్నామని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి, పర్యావరణం, అడవి సంపద అభివృద్ధి చేస్తూ వన్యప్రానుల సంరక్షణ చేసే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అడవిలోకి అధికారుల అనుమతులు లేకుండా ప్రవేశిస్తే కఠినమైన చట్టాలు అమలు చేస్తామని వివరించారు. వన్యప్రానులను వేటాడిన, చంపిన తగిన శిక్ష తప్పదని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతన్నలు సాగు చేస్తున్న పంటలను వన్యప్రానులు నష్ ్టం కలిగిస్తే వెంటనే ఆ విషయాని రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విదంగా ఉన్నతాధికారుల ధృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అడవులు, వన్యప్రానులు సంరక్షణ చేస్తే పర్యావరణం పెరిగి పచ్చని అడవి ఉంటే వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రకృతితో నిండిన నల్లమల అడవులను కాపాడుకునే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అటవీశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఎస్ఓలు మధుబాబు, మహనంది, కుమార్, ఎఫ్‌బిఓలు యూనిక, జనార్దన్, సారమ్మ, ప్రొటెక్షన్ వాచ్చర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థీనీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం...

**- టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**

**- ఆటో డ్రైవర్ల సేవ పథకంతో ఆటో డ్రైవర్లకు లబ్ధి ; రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**



**మంత్రాలయం, అక్టోబరు04, ప్రభాతవార్త;** ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చసి ఆటో డ్రైవర్లను ఆదుకుందని టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పేర్కొన్నారు. శనివారం మాధవరం గ్రామం నుంచి మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆటో నడుపుతూ టీడీపీ ఇన్‌చార్జి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఆటో కార్మికుడికి రూ.15 వేలు అందుతాయన్నారు. తల్లికి వందనం మొదటిసారి రాని విద్యార్థులకు రెండు, మూడు విడతల్లో కూడా నిధులను అందించామన్నారు. అలాగే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లు కూడా ఇంకో అవకాశం ఇస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఆర్టీవో రవీంద్రబాబు, డీపీఓ భాస్కర్, సొఐటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టీడీపీ యువ నాయకుఉలు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సిరెడ్డి, డీఎల్‌పీఓ తిమ్మక్క, ఎంపీడీఓ నూర్జహాన్, కోసిగి ఎంపీడీఓ ఈశ్వరయ్య, కౌతాళం ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, పెద్దకడబూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ జైరామ్, మంత్రాలయం మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వరదరాజు, లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, కౌతాళం మండల నాయకులు సతీష్‌నాయుడు, పెద్దకడబూరు అధ్యక్షులు మల్లికార్జున, విజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్లు నాడినేని అయ్యన్న, వెంకటపతిరాజు, అడివప్ప గౌడ్, కురువ వీరేష్, సాద్రి బసవరాజు, ఎరిగేరి రామలింగ, వక్రేని వెంకటేష్, అరివిలి వీరేష్, సాతనూరు కోసిగయ్య, ఐటీడీపీ అధ్యక్షులు రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**-టిడిపి నాయకురాలు కత్తిశ్రావణిరెడ్డి**



**నంద్యాల, అక్టోబర్ 4,ప్రభాతవార్త ప్రతినిధి :** ఆటోడ్రైవర్లకు అండగా కూటమిప్రభుత్వం ఉంటుందని టిడిపి నాయకురాలు కత్తిశ్రావణిరెడ్డి అన్నారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆటోడ్రైవర్లకు అండగా నిలిచే కూటమిప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందన్నారు. ఇప్పటికే సూపర్‌సిక్స్‌పథకాలు ప్రజల్లో సూపర్ హిట్ అయ్యాయని, పెన్షన్ మొత్తాన్ని కేవలం ఐదు నిమిషాల్లోనే రూ.1000 పెంచిన ఘనత కూటమిప్రభుత్వానిదని అన్నారు. అలాగే ఆటోడ్రైవర్లసేవలో పథకం క్రింద రాష్ట్రవ్యాప్తంగా 2.90లక్షల మంది డ్రైవర్లకు రూ.436కోట్లు లబ్ది చేకూరుతుందన్నారు. నంద్యాల జిల్లాలో 10,006మంది ఆటోడ్రైవర్లకు రూ.15కోట్ల 90వేలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు కేవలం రూ.10వేలు మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తూ 50శాతం అధికసాయం అందిస్తోందని తెలిపారు. రోడ్ల మరమ్మత్తులకు రూ.1000కోట్లు కేటాయించి గ్రీన్‌ట్యాక్స్‌ను రూ.3వేలకే తగ్గించి వాహనదారులకు కూటమి ప్రభుత్వం భారీ ఉపశమనం కలిగించిందని తెలిపారు.

## తెలుగుంగ 21వబ్లాక్ ప్రధాన కాలువలను పరిశీలించిన

**టిజిపి చైర్మన్ చెన్నారెడ్డిగారి సంజీవకుమార్‌రెడ్డి**



**రుద్రవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మండలపరిధిలోని 21వ బ్లాక్ ప్రధాన కాలువ వద్ద సిసి లైనింగ్ దెబ్బతిని కాలువ కట్టకు ప్రమాదం పొంచి ఉండటంతో రైతుల విజ్ఞప్తి మేరకు తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారిసంజీవకుమార్‌రెడ్డి, తెలుగుగంగ అధికారులు శనివారం పరిశీలించారు. ప్రస్తుతం తెలుగుగంగ ప్రధానకాలువకు నీరు అధికంగా ప్రవహిస్తుండటం ప్రధాన కాలువకు ఉన్నటు వంటి లైనింగ్ దెబ్బతినడం, కాలువకట్ట అధికనీటి కోతకు గురి అయితే రైతులు ఏ మేరకు నష్టపోతారన్న వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ దెబ్బతిన్న కాలువ కట్ట నీటిప్రవాహానికి కోతకు గురై గండిపడితే రైతులు సాగుచేసిన పంటపొలాలు దెబ్బతింటాయని చైర్మన్ సంజీవకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి టిజిపి అధికారులను వెంటబెట్టుకుని లైనింగ్ దెబ్బతిన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈమేరకు పనిని ఏమేరకు అంచనాల ుచేయాలో పూర్తిచేసి నివేదికను ఇవ్వాలని చైర్మన్ కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఆయన వెంట పలువురు టిజిజి అధికారులు, రైతులు, స్థానిక నీటిసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి-ఎంఇఓ-I ఇందిర




**వెల్దుర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఎంఇఓ-1 ఇందిర ఉపాధ్యాయులకు సూచించారు.మండలంలోని ఎస్.బోయినపల్లి, నర్సాపురం గ్రామాలలోని ఎంపిపిఎస్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె రికార్డులను,అటెండెన్స్‌ను పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. విదా ్యర్థులతో ఆమె మాట్లాడుతూ మీకు మధ్యాహ్న భోజనం రుచికరంగా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని లేనిపక్షంలో బిల్లులు చెల్లింపు ఆపేస్తామన్నారు.

## మహానందిలో సినిదర్శకులు పూజలు



**మహానంది, అక్టోబర్ 4, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో సినిమా దర్శకులు హరిష్‌శంకర్ వశిష్టలు పూజలు నిర్వహించారు. శనివారం స్వామివారి దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ సిబ్బంది సా ్వగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో అర్చకులు జనార్ధన్‌లు ఆశీర్వచనంచేసి స్వామివారి ప్రసాదాలను అందేశారు.

## వెల్దుర్తిలో ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం



**వెల్దుర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో దేవినవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాన్ని శనివారం పూజా కార్యక్రమాల అనంతరం నిమజ్జనానికి తరలిస్తూ ఊరేగింపు చేపట్టారు.ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికి మహిళ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అన్నదానం కార్యక్రమం సైతం చేశారు.అనంతరం మేళతాళాలతో రథంపై విగ్రహాన్ని ఉంచి నిమజ్జనానికి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు యు.శాంతి ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గానాయుడు పాల్గొన్నారు.

## మండలానికి 15,736 కార్డులు మంజూరు



**రుద్రవరం, అక్టోబరు 4, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని ఒకటవ సచివాలయంలో తహశీల్దారు ధోనిఆల్‌ఫ్రెడ్ శనివారం స్మార్టు రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలానికి 15,736కార్డులు మంజూరు కాగా 15,129 వచ్చాయన్నారు. మిగిలిన కార్డులు రావలసి ఉందన్నారు. ఇందులో భాగంగా మండలకేంద్రంలోని ఒకటవ సచివాలయంలో తెలుగుదేశం నాయకులు ఎల్వి.రంగనాయకులు, పోలా గురుమూర్తి, అల్లాడి చంద్రశేఖర్, వీఆర్ఓలు సంజీవరెడ్డి, పుల్లయ్య,హుసేనిల ఆధ్వర్యంలో రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది -జేడీ



**నందికొట్కూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయుడుగా జాతి నిర్మాణం కొరకు దేశం అభివృద్ధి చెందాలంటే కష్టపడి ఇష్టంగా పని చేయాలని 2000లో ఎస్‌జిగా ఎంపికై అంచెలు అంచెలుగా ఎలా ఎదిగింది ఆయన నూతనంగా శిక్షణ పొందుతున్న వారికి విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ అబ్రహాం వివరించారు. గత రెండు రోజులుగా పట్టణంలోని సాయిరాం బీఈడి కాలేజిలో నూతనంగా ఎన్నిక అయిన ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా తరగతులను జేడి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అంకుఠిత దీక్షతో విద్యాశాఖ ఉన్నతమైనఅధికారి స్థాయి నుంచి చివరి ఉద్యోగి వరకు రాత్రింబవళ్ళు కష్టపడి కేవలం 150 రోజులలో ఉద్యోగాలు ఇవ్వడం అలాగే నూతనంగా ఎన్నిక అయిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులను ఒకే వేదికపై చేర్చి అందరికి నియామక ఉత్తర్వులు ఇచ్చి గిన్నీస్ బుక్‌లో ఎక్కడం ఇది ఒక చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎంఈఓ రామిరెడ్డి, పగిద్యాల ఎంఈఓ పి.సుబాన్, ఏపిఓ రాంమోహన్,సెంటర్ ఇన్‌చార్జ్ నాగేంద్రప్రసాద్, పీడిలు వీరన్న, శ్రీనువాసులు

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన



**నందికొట్కూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కారించాలని శనివారం ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సమస్యల సాధనకై ఈ నెల 7న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతు పిఆర్‌సి కమీషన్ వెంటనే నియమించాలని, ఐఆర్ ఇవ్వాలని, బకాయిపడ్డ 4 డిఏలను చెల్లించాలని, ఉద్యోగులు అప్లై చేసిన ఈఎల్ఎస్, పిఎఫ్, మెడికల్ బిల్స్ మొదలైన ఆర్థిక బకాయిలను, ఈహెచ్ఎస్ ద్వారా అన్ని రకాల హాస్పటల్స్ నందు ఉచిత వైద్యం ఇవ్వాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కారించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముజాహీద్‌పాషా, ఫ్యాప్టో నాయకులు ఎస్.ఆంజినేయులు, డి.ప్రమీల పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**- 315 మంది ఆటోడ్రైవర్లకు రూ.30.50 లక్షలు లబ్ధి**



**బండిఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త ః** ఆటోడ్రైవర్ల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగకృష్ణారెడ్డి అన్నారు. మండలం లోని ఎంపీపీ కార్యాలయం నందు ఆటోడ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ స్త్రీశక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఇందుకు టిడిపి పాలనే నిలువెత్తు నిదర్శనమని మండలంలో 315 మంది ఆటోడ్రైవర్ల కుటుంబాలకు రూ.30.50 లక్షలు తమ ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. ఈసందర ్భంగా లబ్దిపొందిన ఆటో డ్రైవర్ల మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం ప్రారంభమనప్పటి నుంచి తమ కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందనా ్నరు. ఆటోడ్రైవర్లమైన మా సమస్యలను గుర్ ్తించి రూ.15 వేలు వేస్తామని మాట ఇచ్చి తమ ఖాతాల్లో రూ.15 వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో పద్మావతి, ఎంపీడివో గాయత్రి, మనోహర్ చౌదరి, నందిపాటి నరసింహారెడ్డి, సొసైటి చైర్మన్ సాయిబాబారెడ్డి, ఏ కోడూరు సొసైటి చైర్మన్ సుబ్బారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, మధు, జాకీర్‌ఖాన్, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, టిడిపి నాయకులు, ఆటోడ్రైవర్లు అధికారులు పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పార్టీలో పదవులు

**- గ్రామ కమిటీలను త్వరగాపూర్తి చేయండి - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**సంజామల, అక్టోబర్ 4, ప్రభాతవార్తః** కష్టపడేవారికి పార్టీలో పదవులు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సంజామల మండలం గిద్దలూరు గ్రామ ఫంక్షన్ హాల్ నుందు సంజామల మండల వైఎసా ్సర్ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర ్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు భూమా కిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దం రాంమోహన్‌రెడ్డి, వైఎస్సార్ రాష్ట్ర కార ్యదర్శి గుండం సూర ్య ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, మండల వైసీపీ నాయకులు గౌరిగిరి నాగేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్న సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కష్టపడే వారికి పార్టీలో పదవులు ఉంటాయని, గ్రామ కమిటీలను త్వరగా పూర్తిచేయాలని, వైసీపీ శ్రేణులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న వారి పేర్లను డిజిటల్ బుక్కులో నమోదుచేయాలన్నారు. టిడిపి నాయకులకు సహకారం అందిస్తు వారికి వత్తాసు పలుకుతున్న అధికారులను విడిచిపెట్టె ప్రసక్తిలేదనా ్నరు. అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దామన్నారు.

## ఆలూరు టీడీపీ ఇన్‌చార్జికి అభినందనలు తెలిపిన నాయకులు



**దేవనకొండ, అక్టోబరు04, ప్రభాతవార్త;** ఆలూరు టీడీపీ నూతన ఇన్‌చార్జిగా వైకుంతం జ్యోతి నియామకం కావడంతో దేవనకొండ మండల ఉపాధ్యక్షులు పి.కోటకొండ మల్లెపల్లి రంగడు ఆధ్వర్యంలో 18 వాహనాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆలూరుకు చేరుకున్నారు. నూతన టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, ఆమె భర్త టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంతం శివప్రసాద్‌లను కలిసి శాలువా, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లెపల్లి రంగడు మాట్లాడుతూ వైకుంతం జ్యోతి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలను ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నూతన టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి మాట్లాడుతూ కోటకొండ గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని, గ్రామ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పారన్నారు.

# స్వార్థ రాజకీయ నేతలను నమ్మకండి..అవకాశవాదులను ప్రశ్నించండి..

**: ప్రజా పరిరక్షణ సమితి**



**కర్నూలు, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్థ రాజకీయ నాయకులు నేతలను నమ్మకండి వారి స్వార్థం కోసం స్వలాభం కోసం ఉపయోగించుకొని, అధికార పీఠం ఎక్కిన తర్వాత పట్టించుకోరు. అలాంటి వారిని ప్రశ్నించాలి, వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజా సంఘాలు, కుల సంఘాలు, పసి గట్టలి. ప్రతి ఒక్కరూ, సామాన్య కార్యకర్త నుంచి రెండవ స్థానంలో ఉన్న పార్టీ వారు నష్టపోతున్నారు. ఇది నగ్నసత్యం.నేను ప్రతిసారీ సామాన్య కార్యకర్త దగ్గర నుంచి ఒకే ప్రశ్న వింటున్నాను. ఎందుకు రాజకీయ పార్టీలు అధికారం లోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను పట్టించుకోవు ? ఎందుకు పనిచేసిన వారికి గుర్తింపు ఉండదు ? అని.వాళ్లందరికీ నా సమాధానం ఒక్కటే.నేను గతంలో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను.రాజకీయాల్లో కార్యకర్త స్థానం, నాయకుడు స్థానం ఎప్పటికీ ఒకటి కాదు, అది గుర్తు పెట్టుకోండి. జెండా మోసి, జై కొట్టిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే పార్టీలు, నాయకులు చాలా అరుదు. కావున, రాజకీయాలకే సర్వస్వం అనుకుని ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబాలు వదిలేయకండి.మన కుటుంబం బాగుంటే మనం బాగుంటాం, మనం బాగుంటేనే సమాజం గురించి ఆలోచించగలం.మన కుటుంబం రోడ్డున పడితే మనల్ని పట్టించుకునే వాళ్ళు ఎవరూ ఉండరు. దరిద్రంతో చనిపోతే ఒక మెసేజ్ పెట్టడం, పది రూపాయలు దానం కూడా చేయరు, గానీ ఇంకేమీ జరగదు.రాజకీయాల్లోకి రావాలంటే తెర వెనుకా, తెర ముందు జరిగే పరిణామాల్ని తట్టుకుని, మన కుటుంబాన్ని మనమే నిలబెట్టుకోగలిగే స్థితి వచ్చినప్పుడే రండి.నేను జెండా మోసాను, కాబట్టి పార్టీ గద్దె మీద కూర్చోపెడుతుంది,నేను నాయకుడు కోసం పనిచేశాను, కాబట్టి ఆయన నన్ను చూసుకుంటాడు,నేను రాష్ట్రం కోసం కష్టపడ్డాను కాబట్టి ప్రజలు నన్ను గుర్తుపెట్టుకుంటారు, అనేది సుద్ద తప్పు??ఇలాంటి సినిమా డైలాగులు అసలు రాజకీయాల్లో పనిచేయవు.ఎంత కష్టపడినా కొన్ని సందర్భాల్లో పరిస్థితులు అనుకూలించక పోవచ్చు. అనుకూలించిన స్వార్థం కోసం స్వలాభం కోసం ధనార్జితానికి పాల్పడుచున్నారు.అన్నింటిని ఓర్చుకుని నిలబడే ధైర్యం ఉంటేనే రాజకీయాల్లోకి రండి.రాజకీయాల వల్ల మన జీవితం మారిపోతుంది అనే భ్రమలో మాత్రం దయచేసి రాకండి. అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం గారు పిలుపు ఇచ్చారు ఎందుకంటే కొన్ని వారసత్వ రాజకీయాలు, కుల రాజకీయాలు, స్వార్థ రాజకీయాలతో భ్రష్టు పట్టిన ఈ రాజకీయ వ్యవస్థలో మనమే మారుస్తాం అనుకోవడం మూర్ఖత్వం.ఇది ఎవరినీ కించపరచాలని కాదు, నష్టపోతున్న యువత, కొన్ని కుటుంబాలు చెప్పిన మాటలు.రాజకీయాల కోసం జీవితాన్ని నాశనం చేసుకుంటున్న సామాన్య కార్యకర్తల కోసం నా అభిప్రాయం.ఎన్నికల ముందు స్వరం బాగుంటుంది, ఎన్నికలయ్యాక స్వరం మారుతుంది.అన్ని బాగుంటే మనవాడు, సాయం అడిగితే పగవాడు,గా చూస్తాడు.ఇది నేటి రాజకీయం, ఇది నేను విన్న నష్టపోయిన, యువత,రాజకీయ నేతల మాటలు నగ్న సత్యము.నేటి రాజకీయం, ఇది నిజం. ఇంటిలో గెలిచి, మనపని మనము చేసుకుంటూ, ఒక పార్ట్ టైమ్ జాబ్ గా మాత్రమే రాజకీయం చేయండి. ఇక మీదట జెండాలు నీ కోసం పట్టుకో,కట్టుకో, మీ కుటుంబం రాజకీయం కోసం ఎంతైనా ప్రయత్నం చేయండి. విద్యార్థులు, యువత,మేధావులు రాజకీయాల్లో ప్రవేశించి, కుళ్ళు రాజకీయాలను, స్వార్థ రాజకీయలను, అవినీతి రాజకీయలను తరిమి కొట్టండి. ఇందులో ఎవరిని ఉద్దేశించి కాదు. ప్రజల కోసం పనిచేసే రాజకీయ వ్యవస్థను సృష్టించాలి.

## ఇంటి స్థలాలు ఇవ్వాలి




**కర్నూలు, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం పొందిన ఇంటి స్థలాలు తక్షణమే పేదలకు ఇవ్వాలని సిపిఐ ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. సిపిఐ సమితి పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం దిన్నదేవరపాడు సచివాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన ఇంటి స్థలాల బాధితులను ఉద్దేశించింది భారత ..కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె జగన్నాథం నగర కార్యదర్శి కామ్రేడ్ పి. రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో దిన్నే దేవరపాడు ఏరియా లో అంబేద్కర్ నగర్ టీజీవీ కాలనీ మొదలగు కాలనీ వాసులకు ఇంటి స్థలం లేని వారు చాలామంది ఉన్నారని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు కొరకు మూడు సెంట్లు నగరాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఆనాడు పేదలకు చెప్పి ఓట్లు వేయించుకోవడం జరిగినది. దాంట్లో భాగంగానే ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూల్ నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు కర్నూలు నగర ఇంటి స్థలాల బాధితుల కమిటీ, కన్వీనర్ పి రబియా మహిళా సంఘం నాయకురాలు మునెమ్మ నాగలక్ష్మమ్మ నూర్జహాన్ కళాకారుడుడప్పు మాణిక్యం బి రాముడు యేసు మరియు టీజీవి కాలనీ అంబేద్కర్ నగర్ మహిళలు పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి అప్లికేషన్స్ దిన్నే దేవరపాడు సచివాలయం వీఆర్వో వేణుగోపాల్ రెడ్డి సర్పంచ్ మాధవస్వామి వారికి ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా వారు అర్హులైన వారికి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వానికి సాధ్యం

**: టిడిపి మండల కన్వీనర్ సురేష్**



**గూడూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వానికి సాధ్యమవుతుందని టిడిపి మండల కన్వీనర్ సురేష్ అన్నారు శనివారం కే నాగలాపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని పురస్కరించుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోలు పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు అదనంగా సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు డ్రైవర్ల సేవ పథకం కింద 15 వేల రూపాయలు అర్హత ఉన్న ప్రతి డ్రైవర్ కి త్వరలోనేడ్వాక మహిళలకు వడ్డీ ని రుణాల్ని అందిస్తున్న ఘనత కూడా ప్రభుత్వానికి చెందుతుంది అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరు సుఖసంతో ఉన్నారని రాబోవు కాలంలో ఇంకా అనేక పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఎంపీటీసీ మద్దిలేటి టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి నాగ సుంకన్న తిరుపాలు శీను రాముడు ఈరన్న బ్రహ్మయ్య గిడ్డయ్య యుగంధర్ భాస్కర్ మరియు పెంచికలపాడు నాగలాపురం బుడిదపాడు గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రీ సర్వేతోనే భూ సమస్యల పరిష్కారం



**ఆస్పరి, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వేతోనే భూ సమస్య పరిష్కారం అవుతుందని తహసిల్దార్ రామేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో విఆర్వోరామాంజనేయులు ఆధ్వర్యంలో రీ సర్వేకి భూమి పూజ చేశారు. అనంతర ఆయన మాట్లాడుతు గ్రామాలలో భూములను బ్రిటిష్ కాలంలో సర్వే చేశారని అప్పటి నుంచి ఇప్పటి వరకు సర్వే జరగలేదన్నారు. ఇందుకు రీసర్వే చేసి ఎవరి హద్దులు వారికి చూపిస్తామన్నారు. రీసర్వే చేయించుకున్న వారికి రెవెన్యూ రికార్డులలో వారి పేర్లు నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకాలు పొంద వచ్చునని రైతులకు అవగాహన కల్పించారు. రీ సర్వే బృందానికి రైలు సహకరించాలని తెలిపారు. డిప్యూటి తహసిల్దార్ భీమేష్, మండల సర్వేయర్ శ్రీనువాసులు, విఆర్వోలు వీరేష్. సచివాలయ సర్వేయర్ హనుమేష్, గ్రామ పెద్దలు పులికొండ, రంగన్న, టిడిపి నాయకులు కృష్ణమూర్తి,మునిస్వామి, తిక్కయ్య,నజీర్ పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌లతో పేద మధ్యతరగతి కుటుంబాలకు లబ్ది

**బండిఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**



సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు లబ్దిచేకూరుదని టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగకృష్ణారెడ్డి అన్నారు. సూపర్ జిఎస్టీ, సూవింగ్స్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజలకు అందుతున్న జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన గురించి ఇంటింటికి తిరిగి సూపర్‌సేవింగ్స్ కరపత్రాలు పంపిణీ చేసి టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈసందర బ్ంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ ద్వారా మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపుస్తున్నారన్నారు. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మండల అభివృద్ధి కొరకు రూ.4 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మనోహార్ చౌదరి, చంద్రయ్య, ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ అమ్రోజ్, యూనిట్ ఇంచార్జీ కృష్ణుడు, ఖాదర్ బాషా, లింగారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 6న రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగే .. ధర్నా జయప్రదం చేయండి

**ఆస్పరి, అక్టోబరు 4, ప్రభాతవార్త :**



ధిక వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతు ఈ నెల 6న రెవెన్యూ కార్యాలయాల వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఆస్పరి మండలంలో పంటలన్ని కొట్టుకు పోయాయని, పత్తి, టమోటా, ఉల్లి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతు ఎకరాకు లక్ష నుండి లక్ష యాభైవేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని కావున తక్షణమే పంట పొలాలను పరిశీలించి ఎకరానికి 50 వేలు చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. అలాగే 90 శాతం సబ్సిడిపై పప్పు శెనగ విత్తనాలు ఇవ్వాలని కోరుతు 6న ధర్నా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాల్, బంగారప్ప, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు రుద్రవరం

**: ఆదర్శపాఠశాల,కళాశాల విద్యార్థులు ఎంపిక**

**రుద్రవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**



రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థులు అండర్-19ఎస్‌జిఎఫ్‌లో భాగంగా కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్న 7మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు శనివారం తెలిపారు. వీరిలో రెండవ సంవత్సరం విద్యార్థినిలు భార్గవి, తనుష్క, సాయికుమార్, మహేశ్వరి, నరేంద్ర, యశ్విని,మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం.భార్గవిలు పతకాలను సాధించారు. ఈ విజయంతో అర్హత సాధించిన క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లోపాల్గొననున్నారని పిడి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయ బృందం, సిబ్బంది వారిని అభినందించారు.

## ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

**: తనిఖీ చేసిన డాక్టర్ ఉమా**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



ఈరోజు పెద్దపాడు మరియు వీకర్ సెక్షన్ కాలనీ లలో జరుగుతున్న వ్యాది నిరోధక టీకాల కార్యకరమాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, 5సం॥ లోపు పిల్లలకు సమానుసారంగా ఇవ్వవలసిన టీకాలను క్రమం తప్పక ఇవ్వాలని ఆ వివరాలను ఎం సి పికార్డు నందు నమోదుచేసి ఎప్పటికప్పుడు ఆర్ సి హెచ మరియు యు డబల్ యు ఐ ఎన్ పోర్టల్ల నందు అప్లోడ్ చేయాలని తెలిపారు. దీనివలన పిల్లలను వ్యాదుల బారినుండి కాపాడ వచ్చునని తెలిపారు. ముఖ్యంగా మీజిల్స్ రుబెల్లా ఎలిమినేషన్ కార్యక్రమంలో భాగంగా ఎం ఆర్ 1 మరియు ఎం ఆర్ 2 టీకాలను 100 శాతం పూర్తిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కాంసుమారుగా 400 మంది పాల్గొనడం జరిగింది.

## వ్యక్తి అదృశ్యం



**రుద్రవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని యల్లావత్తుల గ్రామానికి చెందిన వాడే వెంకటేశ్వర్లు(60) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 23వతేదీ ఉదయం 10గంటల సమయంలో బజారుకు వెళ్తున్నానని చెప్పి ఇంటినుంచి బయలుదేరి తిరిగి రాలేదని అతని కుమారుడు రమణయ్య పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

**చాగలమర్రి, అక్టోబర్ 4,ప్రభాతవార్త :**



కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్టు రేషన్‌కార్డులను ఇంటింటకి వెళ్లి పంపిణీ చేస్తున్నామని తహశీల్దారు విజయకుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 39చౌకదుకాణాలకు గాను 15,600 స్మార్టు రేషన్‌కార్డులు మంజూరైనా యన్నారు. మండలంలోని శెట్టివీడు గ్రామంలో మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు నరసింహారెడ్డిలు స్మార్టురేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు మహబుబ్‌బాష, మాబుషరీఫ్, డీలర్లు తలారినరసింహా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో అపశృతి.. వ్యక్తి మృతి



**ప్యాపిలి అక్టోబర్ 4, ప్రభాతవార్త :** దసరా పండుగ నాడు ప్రజలు వాహనాలను పూలమాలలతో సుందరంగా అలంకరించి జమ్మి చెట్టు చుట్టూ భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ. కానీ ప్రస్తుతం భక్తి ఏమో కానీ జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేయడం అంటే ఒక ఫ్యాషన్ గా మారడం వల్ల అపశృతులు జరుగుతున్నాయి. వాయువేగంతో యువత వాహనాలు నడుపడం వల్ల వేగాన్ని నియంత్రణ చేసుకోలేక ప్రమాదాల పాలవుతున్నారు. దసరా పండుగ నాడు ప్రమాదాలు నివారించాల్సిన సంబంధిత అధికారుల ప్రేక్షకపాత్ర వహిస్తుండంతో దసరా పండగ నాడు ప్రమాదాలు జరుగు తున్నాయి. దసరా పండగ రోజున ట్రాక్టర్ అదుపుతప్పి పట్టణానికి చెందిన మలిగ ఖాజా హుస్సేన్ ను ఢీకొనడంతో గాయపడి రెండు రోజులుగా కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఖాజా హుస్సేన్ మృతితో కుటుంబం పెద్దదిక్కుని కోల్పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరారు. ఖాజాహుస్సేన్ మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పర్వదినాలలో ప్రమాదాలు జరగకుండ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం



**కొత్తపల్లె, అక్టోబర్ 4, ప్రభాతవార్తః** ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ అన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని జనాలగూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జనాలగూడెం రూ.6 లక్షలు, సిద్దేశ్వరం రూ.3 లక్షలు, బలపాతిప్ప రూ.4 లక్షలు జల్ జీవన్ మిషన్ కింద నిధులు మంజూరైనట్లు తెలిపారు. చెంచుగూడెంలో వున్న గిరిజనులకు తాగునీరు అందించేందుకు జరుగుతున్న పనులు, నాణ్యత ప్రమాణాలు చేపట్టాలన్నారు. త్వరలో పూర్తిచేసి ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తామన్నారు. ఈయన వెంట కాంట్రాక్టర్ మద్దిలేటి యాదవ్ ఉన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి !

**: ఎస్సై నిరంజన్ రెడ్డి**



**పెద్దకడబూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని లేకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫైన్ తో పాటు బండిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలో ఆయా గ్రామాల ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై ఏఎస్ఐ శివరాములు తో కలిసి అవగాహన కల్పించారు హెల్మెట్ వల్ల బండి నడిపే వారికి ప్రాణాపాయం ఉండదని గుర్తు చేశారు అందువల్ల ప్రతి ఒక్క వాహన దారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6న రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి



**పత్తికొండ, అక్టోబరు 4,ప్రభాతవార్త:** అధిక వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతు ఈ నెల 6న రెవెన్యూ కార్యాలయాల వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం కార్యదర్శి బి.సురేంద్రకుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని ప్రధానమైన తేరుబజారు, చింతకాయల వీధిలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఆస్పరి మండలంలో పంటలన్ని కొట్టుకు పోయాయని, పత్తి, టమోటా, ఉల్లి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతు ఎకరాకు లక్ష నుండి లక్ష యాభైవేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని కావున తక్షణమే పంట పొలాలను పరిశీలించి ఎకరానికి 50 వేలు చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. అలాగే 90 శాతం సబ్సిడిపై పప్పు శెనగ విత్తనాలు ఇవ్వాలని కోరుతు 6న ధర్నా చేస్తున్నట్లు వారు తెలిపారు. నాయకులు ఎం.కె.సుంకన్న, డి.అల్తాఫ్, హామాలి సుంకన్న, ఆనంద్, హానుమన్న, బాలు, అంజి పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులను పంపిణి చేసిన నాయకులు

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 4,ప్రభాతవార్త:**



పట్టణలోని 15 వార్డ్ ఇన్‌చార్జ్ ఎబినైజర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం చౌక దుకాణాలలో ప్రజలకు సక్రమంగా నిత్యావసర వస్తువులు అంధించాలనే ఉద్దేశ్యంతో పాత రేషన్ కార్డుల స్థానంలో అందరికి చేరేలా క్యూఆర్‌కోడ్‌తో కూడిన కార్డు ద్వారా లబ్దిదారుడు సరుకులు తీసుకున్న వెంటనే ప్రభుత్వానికి పూర్తి వివరాలు చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మల్లేశ్వరీ, రేషన్ డీలరు గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికై 8న ఛలో తిరుపతి



**నందికొట్కూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకై ఈ నెల 8న ఛలో తిరుపతి సిఎండి ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విద్యుత్ కార్మికుల జేఏసి నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక విద్యుత్ కార్యాలయం వద్ద 29 సంఘాల ఏజేసీ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వారిని రెగ్యులరైజ్ చేయాలని, 10 సంవత్సరాలు దాటిన వారందరికి 2018 రివిజన్లో చేసిన సర్వీసును పునరుద్దరించాలని, విద్యుత్ ఉద్యోగులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని, జేఎల్ఎంగ్రేడ్2 ఉద్యోగాలను క్రమబద్ధకరించి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను అమలు చేయాలని, పాత డి.ఏ.బకాయిలను వెంటనే చెల్లించాలని తతదితర సమస్యల పరిష్కారానికై చేపట్టే ఛలో తిరుపతిని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కాటేపోగు స్వామన్న, గిడ్డయ్య, రామోజి, రామన్నగౌడ్, కర్ణాకర్, మిన్నెల్ల, రాజు,భూషణం, రవికుమార్, పిక్కిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 38వ వార్డులో పారిశుధ్యం పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులు

**- వార్తకు స్పంధన**

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** పట్టణంలోని 38వ వార్డులో పారిశుధ్యం లోపించి చెట్లు ముళ్ళకంపలు, చెత్తచెదారంతో నిండిపోయి విషసర్పాలకు నిలయంగా మారడంతో కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై కమీషనర్ గారు మా ప్రాణాలు పోతేగాని స్పంధించరా అనే శీర్షిక వార్త తెలుగు జాతీయ దినపత్రికలో వెలువడడంతో మున్సిపల్ అధికారులు స్పంధించి శనివారం చెత్తచెదారం, ముళ్ళకంపలను తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. దీంతో కాలనీ వాసులు తెలుగు జాతీయ దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్కూల్ గేమ్స్ తైక్వాండో సెలెక్షన్లో 400 మంది హాజరు

**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



ఈరోజు కర్నూల్ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో తైక్వాండో అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికల సెలక్షన్స్ జరిగాయి ఏ సెలక్షన్లో ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ టి.కృష్ణ మరియు ఏపీ పీటీ పిడి అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి చంద్రమోళి మరియు స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ దేవేంద్ర మరియు నాగరాజు సురేష్ గౌడ్ నరసింహ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుమారుగా 400 మంది పాల్గొనడం జరిగింది.

**YEMMIGANUR MUNICIPALITY**
**EXPRESSION OF INTEREST (Inviting Tenders)**
**Short Tender Notice No: 01/2025-26/E1,** Date. 04.10.2025
Sealed Tenders are invites Expression of Interest for Detailed Project Report, Design, Estimate and all accepts for below works from eligible Registered firms by the Government Department.

| Sl No | Name of the work | Schedule Cost Rs. | E.M.D |
|---|---|---|---|
| | Construction of CC Drains & Culverts from 1.D.No.1/2510-32-B2 to D.No.1/2510-32-B4, 2.D.No.1/2510-33 to D.No. 1/2510-32-A-2-1, 3.D.No.1/2510-32-A-2-10 to D.No.1/2510-32-C-1, 4.D.No.1/2510-33-A to D.No.1/2510-32-A-3-3, 5.D.No.1/2510-33-B-3-1 to D.No.1/2510-33-B-1-D, 6.D.No.1/2510-33-30-2-1 to D.No.1/2510-33-2 & 7.D.No.1/2510-33-1-6 to D.No. 1/2510-278-B in Milatary Colony area, Ward No.29 in Yemmiganur Municipality under 15th F.C. Un-Tied Grant 2023-24 (2nd Installment) | 2,000.00 | 2,000.00 |
| | Construction of CCDrains & Culverts from 1. D.No.1/2510-33-3 to D.No.1/2510-33-10-9C, 2. D.No.1/2510-33-36 to D.No.1/2510-33-10-9A & 3. D.No.1/2510-33-36-1-A to D.No.1/2510-33-2-B-M in Milatary Colony area, in Ward No.29 in Yemmiganur Municipality under 15th F.C. Un-Tied Grant - 2023-24 (2nd Installment) | | |

Interested tenders can obtain the details and tenders schedules from the officer of the Commissioner, Yemmiganur Municipality, Yemmiganur.
Tenders will be operated as per G.O.Ms No. 94, Dated. 01.07.2023.
Last date for submission of Application : 14-10-2025 up to 3.00 PM
Issue of tender Schedule : 06-10-2025 to 15-10-2025
Last date & time for submission tenders : 15-10-2025 @ 3.30 P.M
Opening date & time : 15-10-2025 @ 4.00 P.M
The Commissioner, Yemmiganur Municipality, has right to reject any or all tenders without any assigning or any reasons there off.

Commissioner,
Yemmiganur Municipality.

ఆర్.ఓ.సి.నెం. 285/2015/ఏ1, ఎమ్మిగనూరు పురపాలక సంఘం, తేది. 04.10.2025.

**బహిరంగ వేలం ప్రకటన**

ఎమ్మిగనూరు పురపాలక సంఘ ఆదీనములోగల A బ్లాక్ నందు మొదటి అంతస్తు నందు కాల ), 3. A-25-A,A-25-B,A-26,A-28(SC ). A-29(ST B-8A,D-4.1-7 మరియు J-5 మరియు పై తెలిపిన షాపు రూములు బహిరంగ వేలము వేలం విషయమై సదరు షాపురూము లీజులను 3 సంవత్సరములు కాలమునకు, తిరిగి చెల్లించని డిపాజిట్ (గుడ్ విల్ ) వేలము ద్వారా వేయబడును. తేది. 10-10-2025 ఉదయము 11:00 గంటలకు మునిసిపల్ ఆఫీసు నందు కమీషనరు గారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని పై తెలిపిన షాపు రూములకు బహిరంగ వేలము నిర్వహించబడునని తెలియజేయుడమైనది. షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలు కు సంబంధించిన వారు కుల ధృవీకరణ పత్రములను మరియు సదరు పాట నందు పాల్గొన దలచిన వారు సాల్వేన్సీ ధృవ పాత్రములను రెండు రోజులు ముందుగా కార్యాలయములోని ఏ1 గుమాస్తా వారికి అందజేయవలసినదిగా కోరడమైనది. మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ. సం. | షాపు రూములు / మార్కెట్ వివరములు | కొలతలు మీటర్లలో | ఫిక్సిడ్ నెలసరి అద్దెరూ. లలో | గుడ్ విల్ ప్రారంభ మొత్తమురూ. లలో | డిపాజిట్ రూ. లలో | బ్యాంకు గ్యారెంటీ రూ. లలో |
|---|---|---|---|---|---|---|
| 1) | సోమప్ప సర్కిల్ నందు A - బ్లాక్ షాపు నెం. A-25-A (మొదటి అంతస్తు) | 21.70X10.80 | 3,500/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 2) | సోమప్ప సర్కిల్ నందు A - బ్లాక్ షాపు నెం. A-25-B (మొదటి అంతస్తు) | 24.00X21.70 | 6,000/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 3) | సోమప్ప సర్కిల్ నందు A - బ్లాక్ షాపు నెం. A-26 (మొదటి అంతస్తు) | 20.60X12.40 | 3,333/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 4) | సోమప్ప సర్కిల్ నందు A బ్లాక్ షాపు నెం. A-28(SC రిజర్వ్ డ్) (మొదటి అంతస్తు) | 20.60X12.40 | 3,333/- | 50,000 | 25,000 | 50,000 |
| 5) | సోమప్ప సర్కిల్ నందు A - బ్లాక్ షాపు నెం. A-29(ST రిజర్వ్ డ్) (మొదటి అంతస్తు) | 20.60X12.40 | 3,333/- | 50,000 | 25,000 | 50,000 |
| 6) | ట్యాంక్ బండ్ రోడ్ నందు B-బ్లాక్ షాపు నెం. B-8A (మొదటి అంతస్తు) | 20.60X12.40 | 4,000/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 7) | పార్క్ రోడ్డు నందు D- బ్లాక్ షాపు నెం. D-4 | 21.50X11.20 | 10,000/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 8) | Bsnl ఆఫీసు ప్రక్కన I - బ్లాక్ షాపు నెం. I-7 | 20.00X12.00 | 11,554/- | 1,00,000 | 50,000 | 1,00,000 |
| 9) | జనరల్ ఆసుపత్రి రోడ్ నందు J-బ్లాక్ షాపు నెం. J-5 | 20.00X12.00 | 6,667/- | 1,00,000 | 50,000 | 1,00,000 |

కమిషనరు
ఎమ్మిగనూరు పురపాలక సంఘం.

# ఆటోడ్రైవర్లు వారి ఆరోగ్యాన్ని కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**– నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా**

**నంద్యాల, అక్టోబర్ 4,ప్రభాతవార్త ప్రతినిధి**

స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువులపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ శేషన్న, ఉపరవాణా అధికారి శివారెడ్డి, మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లసేవలో పథకాన్ని ప్రారంభించందని తెలిపారు. ఈ పథకం క్రింద ఆటోడ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా2,90,669 మంది ఆటోడ్రైవర్లకు రూ.436కోట్లు, నంద్యాల జిల్లాలో 10,006మంది ఆటోడ్రైవర్లకు రూ.15కోట్ల90వేలు వారి ఖాతాల్లో జమచేయబడ్డాయన్నారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆధార్ బ్యాంకు ఖాతా అనుసంధాన సమస్య కారణంగా కొందరు అనర్హులుగా తేలే అవకాశముందని,వార్డు, గ్రామసచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్



తెలిపారు.నియోజకవర్గ వారీగా నంద్యాల 2,217, ఆళ్లగడ్డ 1,294, బనగానపల్లె 1,170, శ్రీశైలం 1,654, పాణ్యం 611, నందికొట్కూరు 1,697,డోన్ 1,363 కలిపి మొత్తం 10,006మంది ఆటో డ్రైవర్లకు రూ.15కోట్ల 90వేలు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు తీసకుంటామన్నారు. ముఖ్యంగా స్కూల్‌విద్యార్థులను తరలించే ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని, కార్మికశాఖ, ప్రభుత్వరంగ సంస్థల ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియం గల బీమా పొందాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక మొత్తాన్ని ఆటోరిపేర్లు, ఇన్సూరెన్సు, ఫిట్‌నెస్‌సర్టిఫికెట్లకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పేదల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ క్రింద నంద్యాల జిల్లాలో 2.16లక్షల మంది లబ్దిదారులకు రూ.92కోట్లు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తల్లికివందనం పథకం ద్వారా ప్రతివిద్యార్థికి రూ.15000 ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. డిఎస్‌సి ద్వారా ఉమ్మడి జిల్లాలో 2,499 ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేశారని కలెక్టర్ వివరించారు.రైతుల సంక్షేమకోసం పిఎం, కిసాన్‌పథకంతో పాటు రాష్ట్రప్రభుత్వం ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్త్రీశక్తి పథకంద్వారా మహిళలకు రాకపోకల్లో అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, జిల్లాలో 60శాతం మంది మహిళా ప్రయాణికులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆటోలో టౌన్‌హాలు వరకు ప్రయాణించి ఆటోడ్రైవర్లతో మమేమకయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ శివారెడ్డి,ఎంపిడిఓలు, అధికారులు, పాల్గొన్నారు.

# జల క్రీడలకు హబ్‌గా.. కర్నూలు

**రాష్ట్ర స్థాయి 4వ కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు**



**కర్నూలు, అక్టోబర్ 04, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి 4వ కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు శనివారం కర్నూలు సిటీ ఫారెస్ట్ చెరువులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ, కర్నూలు జిల్లా రాష్ట్రంలో జల క్రీడలకు హబ్‌గా ఎదుగుతోందని అన్నారు. రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు సెంటర్ ఇన్‌చార్జ్ కార్తికేయన్, జిల్లా ఒలింపిక్ సంఘం సీఈఓ విజయ్‌కుమార్, రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం కోశాధికారి డా. రుద్రరెడ్డి, జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షుడు సాయి కృష్ణ లతో కలిసి పోటీలను ప్రారంభించారు. డీఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ,"జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాలు కొత్త క్రీడలను అభివృద్ధి చేయడంలో చూపుతున్న కృషి ప్రశంసనీయం. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది" అన్నారు. డీఎస్సీఓ భూపతిరావు మాట్లాడుతూ,"రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి పూర్తి సహకారం అందిస్తాం.



క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తే తప్పక మంచి ఫలితాలు సాధిస్తారు" అని అన్నారు. రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం సీఈఓ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, "గెలుపుఓటములను సమానంగా స్వీకరించడం క్రీడాస్ఫూర్తి లక్షణం. క్రమం తప్పకుండా సాధన చేస్తే మాత్రమే ప్రతిభను నిరూపించగలరు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కెనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు శివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి మంచికంటి అవినాష్, జిల్లా వాటర్ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్, జిల్లా స్కేటింగ్ సంఘం సునీల్ కుమార్, ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**

ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు నిర్వహించబడుతుంది. ఈకార్యక్రమం యొక్క లక్ష్యం ప్రజల్లో, వ్యాపారుల్లో జీఎస్టీ రేటు తగ్గింపుతో కలిగే ప్రయోజనాలు, వస్తువులు మరియు సేవల ధరల్లో జరిగిన తగ్గుదలపై అవగాహన కల్పించడం. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర యంలో అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల, విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో 2025 అక్టోబర్ 7న వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలి. విద్యార్థులు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అంశంపై తమ సృజనాత్మకతను ప్రదర్శించుటకు ఇది ఒక మంచి అవకాశం. కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి నోడల్ ఆఫీసర్ ఏ చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ), కర్నూలు-2 సర్కిల్ (మొబైల్ నం.9000724191)తో సమన్వయం చేసుకోవాలి.

# భూ సమస్యలు రీ సర్వే ద్వారా పూర్తి పరిష్కారం..



**నందవరం అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలను పూర్తి పరిష్కరించుట కొరకు కూటమి ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని మండల రెవెన్యూ అధికారి కే శ్రీనివాసులు, కర్నూలు జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, గ్రామ టిడిపి నాయకుడు వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని టీ చామలగూడూరు గ్రామంలో రైతులు, అధికారులు కలిసి రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు రీ సర్వే ద్వారా ప్రజలకు పూర్తి పరిష్కారం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి,చాకలి చంద్ర, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మహేష్, రెవిన్యూ గ్రామ అధికారి చిన్న కొండన్న, రాఘవేంద్ర, సర్వేర్లు, గ్రామ వి ఏవోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గా శారద ప్రాణస్వీకారం.



**ఆదోని రూరల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త :**

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా జిందే శారద వైస్ చైర్మన్గా ఆదూరి విజయ్ కృష్ణ శనివారం ప్రవాణ స్వీకారం చేసింది. మార్కెట్ యార్డ్ ప్రభుత్వ నిబంధనలు పాటించి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు మార్కెట్ డైరెక్టర్లు చేత మార్కెట్ యాడ్ సెక్రెటరీ గోవిందప్ప ప్రాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి. ఎమ్మెల్సీ బిటి నాయుడు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు. టిడిపి తిక్క రెడ్డి. జనసేన ఇంచార్జ్ మల్లప్ప. తదితరులు పాల్గొన్నారు

# ఆటో కార్మికులకు ఆర్థిక భరోసా

**– డ్రైవర్లకు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



**కోడుమూరు,అక్టోబర్ 4, ప్రభాతవార్త ః**

కూటమి ప్రభుత్వం పేదలకిచ్చిన హామీల అమలుల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు సేవా పథకాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించింది. ఇందులో భాగంగా శనివారం స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండపంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆటో కార్మికులకు కల్పిస్తున్న ఆర్థిక సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 854 మంది లబ్దిదారులకు రూ.1కోటి 28 లక్షల 10వ వేల ఆర్థిక సహాయంను ఆటో కార్మికుల సమక్షంలో అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యావన్నారు. ఇందులో భాగంగానే మరో హామిని నేడు ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో ఎసి రాముడు,మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, లద్దగిరి సింగిల్ విండో అధ్యక్షుడు పట్టెక్రిష్ణ,కౌలుట్ల,గోపాల్ నాయుడు,కున్నూరు మధు,శంకరరెడ్డి,చిల్లబండ భాష,వర్కూరు అయ్యప్ప,ఆటో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం ఇచ్చి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి ..!

**: భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి**

**పెద్దకడుహబూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు కూటమి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించి తక్షణమే ఆదుకోవాలని మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబాలదిన్నె గ్రామంలో పత్తి. ఉల్లి మిరప వంటి పంటలను మండల వ్యవసాయ అధికారిని సుచరిత తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలతో పంటలు పూర్తిగా నష్టం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అన్నారు



భారీవర్షాలకు ఈఖరీఫ్ సీజన్లో రైతులు లక్షలాది రూపాయలతో పెట్టుబడి పెట్టి పత్తి మిరప ఉల్లి పంట సాగు చేశారని అయితే వర్షాలు వల్ల చేతుకొచ్చిన పంట భారీ వర్షాలతో పూర్తిగా నష్టాలు తీసుకొచ్చి రైతన్నల మీద పెను భారం పడిందన్నారు దీంతో దిక్కతోచని స్థితిలో రైతన్నలు ఉన్నారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే రైతన్నలను ఆదుకోవాలి అధికారులు కూడా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నష్టపోయిన రైతన్నలకు పంట నష్టపరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు పురుషోత్తం రెడ్డి. రామ్మోహన్ రెడ్డి. చంద్రశేఖర్ రెడ్డ జామ్ మూకయ్య దొడ్డి మేకల వెంకటేష్ రెడ్డి ముక్కరన్న. ఆర్లప్ప. పూజారి ఈరన్న. రైతులు . అగ్రికల్చర్ అధికారులు వీఆర్వో. గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఈరన్న . మాజీ ఎంపిటిసి నరసప్ప. మారిన కిరయ్య నరసప్ప ఆంజనే య యూత్ నాయకులు పెద్ద భీమ రాయుడు శేఖర్ గోపాల్ హుసేని అనుమప్ప కాసిం సత్తిరెడ్డి చిన్న బీమా రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్




**కర్నూలు అక్టోబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జి. కబర్ధి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ కంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు కల్లూరు ముజాఫర్ నగర్ నందు గల కమిటీ భవన్ నందు నల్సా పథకములపై " న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బుడగ జంగాల ప్రజలు వారి పిల్లలకు బాల్య వివాహాలు జరప కుండా చూడాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రోత్సాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015,నల్సా (సంవాద్‌అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు, బుడగ జంగాల వారికీ న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశా పిల్లల కోసం పిల్లలస్నేహపూర్వక చట్టపరమైన సేవలు బాల్య వివాహాలను నిర్మూలించడం2025 , నల్సా (జాగృతి గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు.ఉచిత న్యాయ సహాయము, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. అనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో శిక్షణ పొందుతూన్న జ్యుడీషియల్ ఆఫీసర్లైన కే. హేమ,ఎస్. లక్ష్మి, జి.అపర్ణ,పి. హేమ, కర్నూలు ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండయ్య, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీ సి పి ఓ శారద, కర్నూల్ సిడిపిఓ అనురాధ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుభేద బేగం, లీగల్ సర్వీసెస్ యూనిట్ నెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, కల్లూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జుబేదాబి, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో అధ్యక్షురాలు మోనిక, ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు బుడగ జంగాల ప్రజలు సచివాలయం పోలీసులు, మెప్మా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో.. అమ్మవారి ఉత్సవాలు..!

**: రాఘవేంద్ర నగర్ లో భక్తిశ్రద్ధలతో వైభవంగా దేవి నిమజ్జన కార్యక్రమం..**

**: భక్తుల కోలాటాలు.. నృత్య ప్రదర్శనలతో అలరించిన ప్రాంగణం...**

**: వేలంపాటలో ఎనిమిది వేల రూపాయలు పలికిన అమ్మవారి చీర..**

**: కొప్పుల ఉమాదేవికి దక్కిన.. అమ్మవారి చీర భాగ్యం...**





**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక రాఘవేంద్ర నగర్ లో కొలువుంచిన అమ్మవారి ఉత్సవాలను కాలనీవాసులు ఐక్యమత్యంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 11 రోజుల నుంచి నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో పూజించి కొలువుంచారు. ప్రత్యేక దినాలలో చండీ హోమం, అష్టోత్తరములు, వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి తొమ్మిది రోజులలో ప్రతిరోజు ఒక ప్రత్యేక అలంకరణలతో .. పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఆ కాలనీవాసులంతా... అమ్మవారి నిమజ్జనా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా ఆ కాలనీ మహిళలు నిర్వహించిన కోలాటాలు అక్కడే భక్తులను ఎంతో ముద్దపరిచాయి. ఈ సందర్భంగా ఆ కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన అమ్మ వారి దేవీ నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది నుంచి మొదలుకొని.. ఇక్కడి కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో.. వైభవంగా నిర్వహించామన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఇక్కడున్నవారు ప్రతి ఒక్కరూ వారి వారి సహాయాలను అందించారని వారు పేర్కొన్నారు. అలాగే ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం కుంకుమార్చన భక్తి శ్రద్ధతో నిర్వహించామన్నారు. మొదటిసారి అయినా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం మా కాలనీవాసులకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అమ్మ వారి దయ ఉంటే.. ప్రతి ఏటా ఈ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. అమ్మవారి దయతోనే మాకు.. వేలం పాటలో చీర దక్కింది : ఉమాదేవి అమ్మవారి దయ మాపై ఉన్నందుకే మాకు వేలంపాటలో అమ్మవారి చీర దక్కిందని కాలనీవాసులు ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు ఆమె.. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ధరించిన... చీర వేలంపాటలో పాల్గొని ఎనిమిది వేలకు దక్కించుకున్నారు. భక్తిశ్రద్ధలతో మనం అమ్మవారిని తలుచుకుంటే ఏదైనా సాధ్యమవుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఐక్యమత్యానికి నిదర్శనమే అమ్మవారి ఉత్సవాలు : గణేష్ కుమార్ ఇక్కడి కాలనీవాసుల ఐకమత్యానికి నిదర్శనమే అమ్మవారి ఉత్సవాలు నిర్వహించగలిగామని.. వేలం పాటలో అమ్మవారి చీర మీద దక్కించుకున్న కుటుంబ సభ్యుడు గణేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఏటా ఇలా అందరం కలిసి కట్టుగా.. నవరాత్రి ఉత్సవాలలో నిర్వహించుకుంటే అమ్మవారి కటాక్షం వల్ల మనందరి సమస్యలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ బొల్లు వెంకటేశ్వర్లు, బొల్లు పార్వతి, బొల్లు కిరణ్ కుమార్, బొల్లు ప్రియాంక, కొప్పుల రవికుమార్, కొప్పుల ఉమాదేవి, ప్రియాంక, కొప్పుల గణేష్ కుమార్, మంచి కంటి కిరణ్ కుమార్, మంచి కంటి సుకన్య, జానకి ఓంకారప్ప పుష్పావతి మరియు వారి కుటుంబ సభ్యులు, మంచి కంటి హరిప్రియ, ఊట్కూరు స్వాతి,, రాధా, మనీషా, పద్మావతి, మాధవి, రాధమ్మ,, అనంత లక్ష్మి, సత్యా లక్ష్మి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్తానంలో బిజెపి సంచలనం

**– అభిరుచిమధు పట్టుదలతో మేడా మురళీధర్‌ట్రస్టు బోర్డు సభ్యుడు**

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:**



నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పట్టుదల, కృషి ఫలితంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా బిజెపినేత మేడా మురళీధర్ నియామకం జరిగింది. ఇప్పటికే ట్రస్టుబోర్డు చైర్మన్‌గా పోతుగుంట రమేష్‌నాయుడును నియమించగా, మురళీధర్ నియామకం బిజెపి శ్రేణుల్లో భారీ సంబరాలకు దారి తీసింది. జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ పార్టీ ఆదేశాలను తుచ తప్పకుండ అమలు చేస్తూ ముందుకు తీసుకువెళ్తున్న అభిరుచి మధు నాయకత్వం వల్లే ఘనతసాధ్యమైందని బిజెపి వర్గాలు పేర్కొంటున్నాయి. మేడా మురళీధర్‌గతంలో కౌన్సిలర్‌గా పనిచేసి, పార్టీకి విశ్వాసపాత్రుడిగా నిలిచారు. ఊహించని పదవి రావడం అదృష్టమని భావిస్తున్నారు.రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవన్ పార్టీని నమ్మిన వారిని పదవులు వరిస్తాయి అని అన్న మాట నిజమైందని శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈనెల 16న శ్రీశైలం రానున్న ప్రధాని నరేంద్రమోదీ సందర్శనలో మరిన్ని పదవులు రావచ్చునన్న అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో శ్రీశైలం అభివృద్ధికి రూ.5కోట్ల నిధులు ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది.నంద్యాల జిల్లాలో బిజెపి ఉత్సాహం ఉరకలెత్తుతుందని, ఈ జోష్‌వెనుక ఉన్న వ్యక్తి అభిరుచి మధు అని పార్టీ శ్రేణులు ఘంటాపథంగా చెబుతున్నాయి.

# దర్గాలో పాతేహాల్ సమర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపలె , అక్టోబర్4, ప్రభాతవార్తః**

పట్టణంలోని బేతంచెర్లరోడ్డులో గల మతగురువు సయ్యద్ అబ్దల్ అల్ హసని హాల్ వుశేని, అల్‌ఖాద్రీ, అల్ జిలాని వారి ఆధ్వర్యంలో దర్గా-ఏ-జెండేవాలే సాహేబ్ వారి గంధం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ సీనియర్ కాటసాని ప్రసాద్‌రెడ్డి, అవుకుమండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడిలు పూల చాదర్ సమర్పించి ప్రత్యేక పాతేహాల్ సమర్పించారు. పూలచాదర్ సమర్పించి ప్రత్యేక పాతేహాల్‌సమర్పించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దర్గా నూతన నమూన పరిశీలించారు. మతగురువు సయ్యద్ అబ్దల్ సాహేబ్‌కు శాలువ కప్పిసత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్‌రెడ్డి, అబ్దుల్‌కలాం, ముక్తియార్, ఎగ్బాల్,సయ్యద్‌బాషా,షా షా, మహమ్మద్ వుశేన్, వలి పాల్గొన్నారు.

# డ్రైవర్ల సేవలో.. ఎన్డీఏప్రభుత్వం ముందడుగు

**: వై. నాగేశ్వరరావు యాదవ్, డీసీఎంస్ చైర్మన్**



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం లో భాగంగా ఈ రోజు కర్నూలు లోని రైల్వే స్టేషన్ నందు ఆటో డ్రైవర్ల కళ్ళలో పట్టరాని సంతోషాన్ని నింపిన ఆటో డ్రైవర్స్ తో కలిసి నాగేశ్వరరావు చంద్రబాబు నాయిడు కి పాలాభిషేకం నిర్వహించి ఆటో ర్యాలీ నిర్వహించడం జరింగింది. అనంతరం మున్సిపల్ సమావేశ భవనం నందు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడీ, ఎంపీ బస్తిపాటి నాగరాజు , కలెక్టర్ శ్రీమతి సిరి మున్సిపల్ కమిషనర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కరణం శ్రీనివాసులు, జడ్పీ సిఈఓ రాష్ట్రా స్థాయి, జిల్లా స్థాయి టీడీపీ నాయకులు, ఆటో డ్రైవర్లు..తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించాడం జరిగింది. ఈ సందర్భంగా ..వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. పేదల సంక్షేమమే, అభివృద్ధే ధ్యేయంగా ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఐటీ మినిస్టర్ లోకేష్ బాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు, అందులో భాగంగానే మన కర్నూలు జిల్లా లో 13495 మంది లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా 15000/ రూపాయలను అందజేసే కార్యక్రమం దసరా పండుగ సందర్భంగా పేదవాడి ఇంట్లో పండు గా తెచ్చిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ , ఐటీ మినిస్టర్ లోకేష్ బాబు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే కొంత మంది ఈ కేవైసీ కానీ వారు భాపడవలసిన పని లేదు వారికీ కూడ సచివాలయం నందు ఈ కేవైసీ చేయించి త్వరలో వారికీ డబ్బులు పడేటట్లు చర్యలు చెప్పట్టడం జారుదుతుందని తెలియజేసారు.